



# టోకెన్ ఉంటే.. నో స్టాప్!

ఈ మధ్య కాలంలో వచ్చిన మాంచి మాస్ సినిమాలో ఓ సీన్ గుర్తుందా... సరుకు రవాణా చేసే కంటెయినర్‌ను ఆపడానికి అంతా భయపడి పోతుంటారు... దానిపై ఉన్న సీల్‌ను చూసి వణికిపోతారు. గుర్తొచ్చింది కదూ.. అదే తరహా ఉమ్మడి జిల్లాలో దందా సాగుతోంది. అధికార పార్టీ నేతలకు కప్పం కడితే చాలన్నట్లుగా గ్రానైట్ అక్రమ రవాణా సాగుతోంది. ఆ సినిమాలో సీల్ మాదిరిగానే ఇక్కడ టోకెన్ సిస్టం నడుస్తోంది. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరు. ఎవ రైనా ఆపితే తామే చూసుకుంటామని గ్రానైట్ అక్రమ రవాణా ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికా రైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితం గా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తోంది. ఇలా నాగార్జునసాగర్, నార్కెట్‌పల్లి రెండు రహదారుల్లో రాత్రివేళ పెద్దఎత్తున గ్రానైట్ లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తు న్నారు. ఇందుకు లారీకి రూ.35 వేలు వసూలు చేస్తున్నారు. అడిగే వారు ఉండరు.. అడ్డుకునే వారు ఉండరు.. వే బిల్లు అక్కరలేదు. అధికారం మాటున కొందరు వైసీసీ ముఖ్య నేతలు ఇలా బరితెగిస్తు న్నారు. ప్రభుత్వ అదాయానికి కోట్లల్లో గండి కొడుతున్నారు.

## గ్రానైట్ దందాకు రైట్..రైట్

- గుట్టుగా గ్రానైట్ అక్రమ రవాణా
- లారీకి రూ.35 వేలు అక్రమ వసూళ్లు
- అధికారం అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు
- సహకరిస్తున్న అధికార పార్టీ నేతలు
- ఓ నేతకు లారీకి రూ.10 వేలు, మరో నేతకు రూ.5 వేలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చీకటి వ్యాపారంపై కన్నెత్తి చూడని పన్నుల శాఖ
- సాగర్, నార్కెట్‌పల్లి రెండు రహదారుల్లో అక్రమ రవాణా

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎటువంటి పన్ను చెల్లించకుండానే గ్రానైట్ లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. దీనికి ఒక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోంది. పన్నుల శాఖ అధికారులు గ్రానైట్ అక్రమ రవణా వైపు కన్నెత్తి చూసే సాహసం చేయరు. చిలకలూరిపేట, నరసరావుపేట, ప్రకాశం జిల్లా సంతమాగులూరు, చీమకుర్తి, బల్లికురవ మండలాల పరిధిలో గ్రానైట్ పరిశ్రమలు, క్వారీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల నుంచి రోజు పెద్దఎత్తున గ్రానైట్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు గ్రానైట్ ఎగుమతి చేస్తున్నారు. పల్నాడు జిల్లా గుండా రాష్ట్ర సరిహద్దులు దాటే గ్రానైట్‌కు మాత్రం వేబిల్లులు ఉండవు. వీరు పన్ను కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ అక్రమ గ్రానైట్ దందా రాత్రి వేళల్లో యథేచ్ఛగానే సాగుతోంది. నరసరావుపేట, సంతమాగులూరు, చిలకలూరిపేట ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల నుంచి గ్రానైట్ లారీలు పిడుగురాళ్ళ, దాచేపల్లి మీదుగా, చీమకుర్తి, బల్లికురవ ప్రాంతాల నుంచి వచ్చే లారీలు నాగార్జున సాగర్ రహదారి గుండా తెలంగాణాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లను అక్రమార్కులు చేస్తున్నారు.

### టోకెన్ ఉంటే ఓకే...

కోటప్పకొండ మీదుగా నరసరావుపేట బైపాస్ రోడ్డుకు రాత్రివేళ గ్రానైట్ లారీలు చేరుకుంటాయి. అక్కడ నుంచి లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటించే ముఠా రంగంలోకి దిగి డ్రైవర్లకు టోకెన్లు జారీ చేస్తారు. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరని ఎవరైనా ఆపితే తామే చూసుకుంటామని సదరు ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికారైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితంగా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తోంది. అధికార పార్టీ నేతలతో పాటు కొందరు అధికారులు అక్రమ రవాణాలో సూత్రధారులుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గ్రానైట్ లారీల నుంచి పన్ను వసూలు చేసే సాహసం పన్నుల అధికారులు చేసే పరిస్థితులు లేవు. అక్రమ రవాణాపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకుండా సదరు అధికారులు మిన్నకుంటున్నారన్న విమర్శలున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి..

ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ మార్కులు వారి జేబు లు నింపుకొంటున్నారు. అధికార ముఖ్య నేతలు కొందరికి గ్రానైట్ అక్రమ రవాణా కాసుల వర్షం కురిపిస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.5 లక్షల విలువ కలిగిన గ్రానైట్ లోడు రవాణా చేయాలంటే వేబిల్లు తీసుకోవాలి. 28 శాతం పన్ను చెల్లించాలి. రూ.5లక్షలకు 28 శాతం చొప్పున రూ.1.40 లక్షలు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అక్రమార్కులు కోరిన విధంగా రూ.35 వేలు చెల్లిస్తే ఈ పన్ను చెల్లిం చాల్సిన అవసరం ఉండదు. నెలకు వందల సంఖ్యలో గ్రానైట్ లారీలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. నెలకు సుమారు ఐదు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్టు తెలుస్తోంది. అక్ర మార్కుల సంపాదన ఈ స్థాయిలో ఉంటే రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నట్టు సమాచారం. పన్నుల శాఖ అధికారి ఒకరు మాట్లా డుతూ గ్రానైట్ పన్ను అదాయం 90 శాతానికి పైగా తగ్గిందని చెప్పడం గమనార్హం. అధికార పార్టీకి చెందిన నలుగురు నేతలకు నెల నెలా మా మూళ్ల అందిస్తున్నారని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఒక నేతకు లారీకి రూ.10 వేలు, ఇతర నేతలకు లారీకి రూ.5 వేలు చెల్లిస్తున్నట్టు తెలుస్తోంది.



బల్లికురవ పోలీస్‌స్టేషన్ వద్ద పట్టుబడ్డ గ్రానైట్ రాయి లారీలు

## లైన్ మామూళ్ళు ముట్టితేనే.. లేదంటే కేసులే..

అద్దంకి, జనవరి27: అక్రమ గ్రానైట్ రవాణా సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. గ్రానైట్ రవాణా చేసే ముఠా నెలవారీ మామూళ్ళు చెల్లించుకుంటునే సరిహద్దు దాటేది. లేదంటే సంతమాగు లూరు అడ్డరోడ్డు వద్ద గ్రానైట్ లారీ ఆగి పోవాల్సిందే. బల్లికువర, సంతమాగులూరు మండలాల పరిధిలోని గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి నిత్యం 30 నుండి 40 వరకు గ్రానైట్ శ్లాబుల లారీలు ఇతర రాష్ట్రాల కు వెళ్తుంటాయి. అత్యధిక శాతం నామ్ రోడ్డు గుండా మహారాష్ట్రకు వెళ్తుంటాయి. శ్లాబుల రవాణాకు బల్లికురవ, సంతమాగులూరు ప్రాంతం లో సుమారు 20 బృందాలు ఉన్నాయి. వారి కనుసన్నల్లోనే గ్రానైట్ శ్లాబుల ఎగుమతి జరుగుతుంది. సీనరేజ్ వసూ లుకు పాత గుంటూరు జిల్లా పరిధిలో ప్రైవేట్ ఏజెన్సీ టెండర్ దక్కించుకుంది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వసూలు చేస్తున్నారు. అక్కడ ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లించే రుసుముతో పాటు అదనంగా ముట్ట చెబుతుంటారు. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఇంకా ఎక్కడా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేదు. ఇది సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీసులకు మరింత కలిసొచ్చింది. గ్రానైట్ రవాణా చేసే ఒక్కో బృందం నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల చొప్పున పోలీసుల కు ముట్టచెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నెలవారీ 5 నుంచి 6 లక్షల రూపాయల వరకు లైన్ మామూళ్ల రూపేణ పోలీస్‌లకు చేరుతుందని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అక్రమ రవాణా అడ్డుకున్నట్లు చెప్పుకునేందుకు, ఉన్నతాధికారుల మెప్పు కోసం హడావుడి చేస్తుంటారన్న విమర్శలు వస్తున్నాయి. కానీ అన్ని లారీలను అడ్డుకోవాల్సి ఉండగా, ప్రత్యేకించి కొన్నింటిని మాత్రమే అడ్డుకొని కేసులు నమోదు చేయటం చూస్తే పోలీస్ అధికారులపై వస్తున్న విమర్శలకు మరింత బలం చేకూరుతుంది. వసూళ్లకు ఆయా స్టేషన్లలో ప్రత్యేకంగా కొంతమంది సిబ్బందిని కేటాయించి వారి ఆధ్వర్యంలో వసూళ్ల పర్వం సాగుతున్నట్లు తెలుస్తోంది.



# వరికపూడిశెల వట్టి బూటకమే..

ఎన్నికల స్టంట్‌లో భాగంగానే శంకుస్థాపన



ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జి



పోలీసుల లాఠీచార్జిలో గాయపడిన బాబు

- నాలుగున్నరేళ్లుగా ప్రాజెక్టుపై సీఎం చేసిందేమిటి?
- కలెక్టరేట్ వద్ద ధర్నాలో అఖిలపక్ష నేతల ఆగ్రహం
- పనులను ప్రారంభించికపోవడంపై నిరసన ప్రదర్శన.. ధర్నా
- ఆందోళనకారులకు పోలీసులకు మధ్య తోపులాట.. లాఠీచార్జి.. గాయాలు

నరసరావుపేట టౌన్, జనవరి 27: వరికపూడిశెల అన్నారు.. ప్రాజెక్టుపై తమకు చిత్తశుద్ధి ఉందన్నారు.. శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించలేదు. ఎన్నికల స్టంట్‌లో భాగంగానే వరికపూడిశెలకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు.. సరే పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు.. అంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేటలో ప్రదర్శన, కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. వరికపూడిశెల ప్రాజెక్టు పనులను ప్రారంభించనందుకు నిరసనగా తొలుత పట్టణంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన జరిగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చేందుకు అఖిలపక్ష నాయకులు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదు. దీంతో గేటు వద్ద బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల లాఠీచార్జిలో ఓ కార్యకర్తకు గాయాలయ్యాయి. ఉల్లి బాబు అనే కార్యకర్తను లాఠీలతో చితకబాది స్టేషన్‌కు తరలించారు. టీడీపీ నాయకుల ఆందోళనతో బాబును విడుదల చేశారు. అతడి దేహంపై గాయాలను నేతలు పరిశీలించి అకారణంగా లాఠీచార్జి చేసి గాయపరిచిన పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గమని టీడీపీ నేతలు పోలీసు అధికారులపై ధ్వజమెత్తారు. చివరకు డీఆర్‌వో వినాయకం వచ్చి నేతల నుంచి వినతిపత్రం స్వీకరించ డంతో ధర్నాను విరమించారు.

### ప్రజలను మోసంచేసిన సీఎం జగన్‌రెడ్డి

పర్యావరణ అనుమతులు లేకుండానే వరికపూడిశెల ప్రాజెక్టుకు సీఎం జగన్‌రెడ్డి శంకుస్థాపన చేసి ప్రజలను మోసగించారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు విమర్శించారు. శంకుస్థాపన చేసిన అనంతరం ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ప్రాజెక్టును మొదటి దశలో వెల్దుర్తి మండలానికే పరిమితం చేయడం దుర్మార్గమన్నారు. ప్రాజెక్టుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. పాదయాత్ర సందర్భంగా లోకేశ్ ప్రాజెక్టు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించారని, అధికారంలోకి రాగానే తాము పూర్తి చేస్తామని తెలిపారు. వాటర్ గ్రిడ్‌ను కూడా ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. గోదా వరి జలాలు సాగర్ కుడి కాల్వకు తరలించేందుకు టీడీపీ ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. మాచర్ల టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ప్రాజెక్టుపై సీఎం జగన్ చేసిందేమిటని ప్రశ్నించారు. అటవీశాఖ అనుమతుల కోసం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కృషి చేశారని, ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రాజెక్టుకు టీడీపీ ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం జగన్ అట్టహాసంగా శంకుస్థాపన చేశారే తప్ప నిధులు విడుదల చేయలేదన్నారు. బూటకపు శంకుస్థాపనలను ప్రజలు గమనిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టుకు బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసి నిధులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. వరికపూడిశెల ప్రాజెక్టు సాధన కమిటీకార్యదర్శి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకే శంకుస్థాపన చేశారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన నాయకులు వరప్రసాద్, హనుమంతరెడ్డి, విజయకుమార్, నిశ్శంకర శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోటేశ్వరరావు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు, కుమ్మెత కోటిరెడ్డి పాల్గొన్నారు.



ధర్నాలో జీవీ, జూలకంటి, వరికపూడిశెల సాధన కమిటీ సభ్యులు, అఖిలపక్ష నేతలు



యువతికి నియామకపత్రం ఇస్తున్న యరపతినేని

## మెగా జాబ్‌మేళా విజయవంతం

- 2,500 మంది హాజరు.. 500 మందికి నియామకపత్రాలు అందజేత
- ఐదేళ్లలో గురజాలలో నిరుద్యోగ సమస్య లేకుండా కృషి చేస్తా: యరపతినేని


5లో..


# పంట కాల్వల.. కబ్జా

- రియల్టర్లకు అధికారం అండ
- తూములు వేసి వంతెనల నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు.. పలు అనుమానాలు

వినుకొండటౌన్, జనవరి 27: పంట కాల్వలు కబ్జాదారుల పరమవుతున్నాయి.. తమ వెంచర్లకు దారుల కోసం ఇష్టారీతిన ఆక్రమించేస్తున్నారు.. అధికారం అండతో రియల్టర్లు రెచ్చిపోతున్నారు. కాల్వ కట్టలను కబ్జా చేసి వంతెనలు కూడా నిర్మిస్తున్నారు.. పంట కాల్వల ఆక్రమణలపై రైతులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. మండలంలోని పెరుమాళ్లపల్లి మేజర్ కాల్వపై అక్రమంగా వంతెనల నిర్మాణాలు జరుగుతున్నాయి. వంతెనల నిర్మాణాలతో కాల్వ కట్టలు కుచించుకుపోవటంతో సాగునీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. అయినా అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరించడంపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 25 వేల ఎకరాలకు నీరందించే పెరుమాళ్లపల్లి మేజర్ కాల్వపై ఆధారపడి రైతులు వరి, పొగాకు, మిర్చి తదితర పంటలు సాగు చేస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు రియల్టర్లు కాల్వకు ఇరువైపులా ఉన్న భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి వెంచర్లు వేశారు. ఆయా వెంచర్లలోకి కాల్వపైగా రాకపోకలకు రోడ్లు వేసి ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వినుకొండకు కూతవేటు దూరంలోని కెమికల్ ఫ్యాక్టరీ సమీపంలోని మేజర్ కాల్వపై తూములను ఏర్పాటు చేసి వంతెనలను నిర్మించారు. కాల్వపై అక్రమ నిర్మాణాలతో చివరి భూములకు సాగునీరు అందడంలేదు. అనుమతి లేకుండా కాల్వపై జరిగిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన ఎన్ఎస్పీ అధికారులు చూసీచూడనట్లుగా ఉన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఇప్పటికే సుమారు 20 నుంచి 30 ఎకరాల పంట భూములను రియల్టర్లు ప్లాట్లుగా మార్చేశారు. కాల్వపై చేపడుతున్న నిర్మాణాలు శాశ్వతమని భావించిన కొనుగోలుదారులు అనధికార వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తున్నారు. కట్టలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని ఎన్ఎస్పీ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.



వెంచర్ రాకపోకల కోసం కాలువపై అక్రమ కట్టడాల నిర్మాణాలు


CHADALAVADA BROTHERS PRESENTS
GRAND RELEASE FEB 2ND
TRAILER OUT NOW
ధీర
Nizam & Vizag SRI VENKATESWARA FILMS
Andhra pradesh RADHAMADHAVI FILMS
#DHEERAMOVIE
/STTVFILMS


FEB
2
2024
GRAND RELEASE WORLDWIDE
అంబాజీపేట మ్యారేజి బ్యాండు
DHEERAJ MOGILINENI
DUSHYANTH KATIKANENI


GLOBAL FILMS
మీ జీతాలతో మా జీVతాలు మార్చండి
FEBరవరి 2nd
టాకీస్ ల కలుద్దాం
బూట్ CUT బాలరాజు
MD. PASHA
SREE KONETI


ఫిబ్రవరి 2న విడుదల
TEENA SREE CREATIONS
PRODUCER M NAGA MUNEIAH (MUNNA)
CO - PRODUCERS NANDIPATI SRIDHAR REDDY KONDRASI UPENDER
STORY - SCREENPLAY - DIALOGUES - DIRECTION MUNI SAHEKARA
MUSIC VINOD YAJAMANYA LYRICS MUNI SAHEKARA D.O.P S.V.SIVARAM
EDITOR SHIVA SARVANI PRODUCTION EXECUTIVE BANDI SRINIVAS RAO
THRILLS DRAGAN PRAKASH CHOREOGRAPHER KAPIL MASTER, BALU MASTER DIGITAL
PROMOTIONS CHANDRA, VINEETH GOUD, MANOHAR CG CHERRY SANTHOSH
DI ARYAN MOULI PUBLICITY DESIGNS JK FRAMES P.R.O B. VEERABABU
DIRECTION DEPARTMENT THOTA SRIKANTH-TADI SATHYA-JAGAN-PURUSHOTTHAM-SUBHANI NAGA BABU
MECHANIC
మెకానిక్
TROUBLE SHOOTER


తొంబై రెండు సంవత్సరాల తెలుగు సినిమా
సంక్రాంతి రికార్డుల చరిత్ర తిరగరాసిన హనుమాన్
|| జై శ్రీ రామ్ ||
3RD WEEK
PRASANTH VARMA CINEMATIC UNIVERSE
హను మాన్
PRODUCED BY K NIRANJAN REDDY
WRITTEN & DIRECTED BY PRASANTH VARMA
TELUGU HINDI MARATHI TAMIL KANNADA MALAYALAM ENGLISH SPANISH KOREAN CHINESE JAPANESE


PRE GAME EVENT TOMORROW
FEBRUARY 2ND
RELEASE WORLWIDE
GAME ON


VALENTINES WEEK RELEASE
MILLION DOLLAR STUDIOS
A SKN RELEASE
TRUE LOVER
WRITER & DIRECTOR PRABHURAM VYAS
TEASER FROM TOMORROW

# రా కదలిరా సభకు.. ముమ్మర ఏర్పాట్లు



వేదిక నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నరేంద్ర కుమార్ తదితరులు

చేబ్రోలు, జనవరి27: చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం జరగనున్న రా కదలిరా బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు సాగుతున్నాయి. సభను విజయవంతం చేసేందుకు టీడీపీ, జనసేన నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇప్పటికే పొన్నూరు పట్టణంలో తెలుగు యువత ఊరూరా ద్విచక్రవాహన ర్యాలీ ద్వారా సభకు రావాలన్ని ప్రచారం చేసింది. ఈ సభలో ఆహూతుల కోసం 20 ఎకరాల ప్రదేశాన్ని చదును చేసి సిద్ధం చేశారు. సభా వేదికపై 100 మంది ప్రముఖులు ఆశీనులయ్యేలా సభా వేదికను మూడున్నర ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి శనివారం భూమి పూజ చేశారు. వేదిక సమీపంలోనే 3 ఎకరాల భూమిని చంద్రబాబు హెలీప్యాడ్ కోసం సిద్ధం చేశారు. తెనాలి, గుంటూరు వంటి మార్గాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చే నాయకులు, కార్యకర్తల వాహనాల కోసం 35 ఎకరాల భూమిని పార్కింగ్ కోసం వివిధ ప్రాంతాల్లో రెడీ చేశారు. తెనాలి డీఎస్పీ జనార్ధన రావు శనివారం సభా వేదిక వద్దకు వచ్చి ఏర్పాట్ల గురించి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సభకు వచ్చే అభిమానుల కోసం ఆహారం, మంచి నీరు సిద్ధం చేస్తున్నారు. పోలీసు బందోబస్తే కాకుండా సభా నిర్వహణ సక్రమంగా జరిగేలా ప్రైవేటు సెక్యూర్టీ, తెలుగు యువతను పెద్ద ఎత్తున వలంటీర్లుగా నియమించారు. ఈ ఏర్పాట్లను పార్టీ పరిశీలకులు, ఎంఎల్‌సీ రాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## నేడు ఎంపీ జయదేవ్ వీడ్కోలు విందు

గుంటూరు, జనవరి 26: ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్న గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ ఆదివారం గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో వీడ్కోలు విందు ఇవ్వనున్నారు. ఈ మేరకు శనివారం ఉదయమే గుంటూరుకు విచ్చేసిన ఎంపీ జయదేవ్ తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి విందు ఏర్పాట్లు పరిశీలించారు. గుంటూరు ఎంపీగా పనిచేసిన ఈ పదేళ్ళ కాలంలో తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన టీడీపీ నేతలకు, శ్రేణులకు, అభిమానులకు వీడ్కోలు చెబుతూ ఆత్మీయ విందు ఇవ్వనున్నట్లు తెలిపారు. విందు సమావేశానికి టీడీపీ ముఖ్య నేతలు హాజరుకానున్నారు.

# టీడీపీలోకి భారీగా చేరికలు

● లోకేశ్ సమక్షంలో పార్టీలో చేరిన దుగ్గిరాల వైసీపీ నేతలు

మంగళగిరి, జనవరి 27: దుగ్గిరాల మండలంలో వైసీపీ దాదాపు ఖాళీ అయింది. దుగ్గిరాల మండలానికి చెందిన పలువురు కీలకనేతలు తమ అనుచరులతో కలిసి భారీస్థాయిలో టీడీపీలో చేరారు.ఉండవల్లి నివాసంలో శనివారం సాయంత్రం వీరంతా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకొన్నారు. వీరందరికీ లోకేశ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో దుగ్గిరాల మాజీ జడ్పీటీసీ సభ్యులు యడ్ల వెంకట్రావు, యేళ్ల జయలక్ష్మి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, పెదపాలెం సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, దుగ్గిరాల సొసైటీ ఛైర్మన్ పాటిబండ్ల హరిప్రసాద్, పెనుమూలి సర్పంచ్ కొరిటాల పద్మావతి, కొరిటాల సురేష్, తుమ్మపూడికి చెందిన వైసీపీ ముఖ్యనాయకుడు వాసిరెడ్డి లీలాప్రసాద్ తదితరులు వున్నారు. వీరితో పాటు పేరుకలపూడి, శృంగారపురం, కేఆర్ కొండూరు, వీర్లపాలెం, గొడవర్రు, పెదకొండూరు, తుమ్మపూడి గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు వారి అనుచరులతో కలిసి పసుపు కండువాలను కప్పుకొన్నారు. ఈ ముఖ్యనాయకులలో చిలువూరుకు చెందిన కాలవ శంకర్, కట్టా రాము, పాలపర్తి సాయి, ఎన్.దుర్గారావు, కురగంటి బుజ్జి, పెదపాలెం మాజీ సర్పంచ్ బుల్లా శిఖామణి, నెలకుదిటి పిచ్చియ్య, రాజగోపాలం, నిరంజన్, జముడిగాని భుజంగరావు, శ్రీరామ్మూర్తి, దాడిగ గోపి, పెనుమూలికి చెందిన ఎస్‌కే జానీ, రహంతుల్లా, చెల్లంచెర్ల సాంబశివరావు, తోకల బాలాజీ, ఏసం శ్రీనివాసరావు, ఎం.దుర్గారావు, ఎస్‌కే ఖాదర్‌బాషా, పోపూరి బాలస్వామి, తుమ్మపూడికి చెందిన బి.రామదాసు తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న దుగ్గిరాల వైసీపీ నేతలు ఎడమ నుండి వరుసగా పాటిబండ్ల హరిప్రసాద్, కృష్ణప్రసాద్, యేళ్ళ జయలక్ష్మి, యడ్ల వెంకటరావు

**టీడీపీలో ఫుల్ జోష్**

మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవుతోంది. కార్యకర్తల స్థాయినుంచి మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి వైసీపీ నాయకులందరూ వరుసబెట్టి టీడీపీలో చేరిపోతున్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి అప్రతిహతంగా సాగుతున్న ఈ వలసలను అడ్డుకోవడానికి వైసీపీ అధిష్టానం శాయశక్తులా కృషి చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం వుండడం లేదు. టీడీపీలోకి చేరనున్న వైసీపీ నాయకులతో విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి అగ్రనాయకులందరూ అసంతృప్త వైసీపీ నాయకులతో దఫదఫాలుగా చర్చలు జరుపుతున్నప్పటికీ వలసలను మాత్రం నిరోధించలేకపోతున్నారు. ఈ పరిణామాలు వైసీపీ అధిష్టానంలో గుబులు పుట్టిస్తున్నాయి. మరోపక్క భారీ చేరికలతో టీడీపీ ఫుల్ జోష్‌లో వుంది.

# మెగా జాబ్ మేళా విజయవంతం

● 2,500 మంది హాజరు.. 500 మందికి నియామకపత్రాలు అందజేత
● ఐదేళ్లలో గురజాలలో నిరుద్యోగ సమస్య లేకుండా కృషి చేస్తా: యరపతినేని



జాబ్‌మేళాకు హాజరైన గురజాల నియోజకవర్గ యువతీ యువకులు

పిడుగురాళ్ల, జనవరి 27: రాబోయే ఐదేళ్లలో గురజాల నియోజకవర్గంలో ఉన్న యువతీ యువకులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పెట్టుకున్నానని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గురజాలలో మెగా జాబ్‌మేళా యరపతినేని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పల్నాడు వ్యవసాయమే ఆధారంగా వుండేదని, గత పదేళ్లుగా యువత ఉన్నత విద్యను అభ్యసించి దేశ, విదేశాలకు తరలిపోతున్నారన్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో హైటెక్‌సిటీని చంద్రబాబు ఏర్పాటు చేస్తే అప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు హైటెక్ సిటీ గురించి అవహేళనగా మాట్లాడారని, ఇప్పుడు దేశానికే హైటెక్ సిటీ ఆదర్శంగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో విశాఖ, తిరుపతి, విజయవాడలలో ఐటి పరిశ్రమలు తీసుకొస్తే వైసీపీ హయాంలో వున్నవి కూడా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. గురజాల నియోజకవర్గం మొత్తం మీద ఓ యూత్ పాలసీని తీసుకొచ్చి పిడుగురాళ్ల, దాచేపల్లి ప్రాంతాలలో 400 ఎకరాలలో వివిధ రకాల పరిశ్రమలు పెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించనున్నట్లు యరపతినేని వివరించారు. ఫిబ్రవరి నెలలో మరో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 2,500 మందికి పైగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని హాజరయ్యారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 53 కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలైన టెక్ మహీంద్ర, ఎసెన్సర్, ఫ్లిప్‌కార్ట్, డైకిన్, డిక్సన్, పేటీఎం, ఎంఫసిస్, తదితర కంపెనీలు ఉద్యోగ మేళాకు హాజరయ్యాయి. అనంతరం సుమారు 500 మందికిపైగా వారి వారి విద్యార్హతలను బట్టి పలు కంపెనీలకు ఎంపికకాగా వారందరికీ యరపతినేని నియామకపత్రాలు అందజేశారు.

# సీడీపీవో సీనియర్ అసిస్టెంట్ బాషా సస్పెన్షన్

● 'అధికార' నీడలో ఏళ్ల తరబడి ఆకృత్యాలు ● ఇప్పటికే రెండు పర్యాయాలు సస్పెండైనా మారని వైనం

గుంటూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సమగ్రశిశు సంక్షేమ శాఖ పరిధిలోని గుంటూరు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కార్యాలయ(సీడీపీఓ) సీనియర్ అసిస్టెంట్ ఎస్‌కే జానీ బాషాపై సస్పెన్షన్ వేటు పడింది. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లపై బాషా చేస్తున్న లైంగిక వేధింపుల నేపథ్యంలో రీజనల్ జాయింట్ డెరెక్టర్(ఎఫ్ఏసీ) కె.మాధురి అతణ్ణి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. గత రెండేళ్లుగా అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. బాషాపై వస్తున్న ఆరోపణలు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖా మంత్రి ఉష శ్రీచరణ్ వరకూ వెళ్లడంతో అధికారులు విధిలేని పరిస్థితిలో అతణ్ణి సస్పెండ్ చేసినట్లు చర్చ జరుగుతోంది.

### 'అధికార' అండదండలు?

బాషాపై ఏడాదిన్నర క్రితమే అధికారులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి సమయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు అసభ్యకరమైన వాట్సాప్ మెసేజులు పంపించడం, ద్వంద్వార్థం వచ్చేలా మాట్లాడడంతో పలువురు ఉద్యోగులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో వారు యూనియన్‌ను ఆశ్రయించగా సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ సంఘం అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అయితే బాషా సామాజిక వర్గానికి చెందిన అధికారపార్టీ ప్రజాప్రతినిధి, కార్పొరేషన్‌కు చెందిన మరో ప్రజా ప్రతినిధి జోక్యం కారణంగానే అతడిపై చర్యలు తీసుకోలేదని యూనియన్ నేతలు బలంగా ఆరోపిస్తున్నారు. అదే సమయంలో స్థానిక అధికారిణి ఒకరు ఆయనను కాపాడేందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించినట్లు తెలుస్తోంది.

### ఆరోపణల వెల్లువ..

గుంటూరు సీడీపీఓకి రావడానికి ముందు పొన్నూరులో పనిచేసే సమయంలో లైంగిక వేధింపుల ఆరోపణలపై బాషా రెండుసార్లు సస్పెండైనట్లు ఉద్యోగులు చెబుతున్నారు. దీనికి తోడు అతనిపై పలు అవినీతి ఆరోపణలు వున్నాయి. గుంటూరు పరిధిలో వున్న అంగన్‌వాడీ సెంటర్లు అన్నీ తమ పదేళ్ల రికార్డులు చూపాలని తానే బయటి వ్యక్తులతో ఆర్టీఐ వేయించి, ఆ ఆర్టీఐ ఆధారంగా ఆ రికార్డులు సెంటర్లలో వున్నా లేకపోయినా తాను మేనేజ్ చేస్తానని చెప్పి ఒక్కో సెంటర్ నుంచి నగదు వసూలు చేశాడన్న ఆరోపణలు గతంలో వచ్చాయి. అలాగే పదోన్నతులకు సిఫారసు చేస్తానని భారీ మొత్తంలో వసూలు చేసినట్లు మరి కొన్ని ఆరోపణలు వున్నాయి. ఈ అంశాలన్నీ చిలువలు పలువలుగా మారి చివరికి ఆ శాఖ మంత్రి వరకూ వెళ్లాయి. దీంతో అతణ్ణి సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికి రెండు సార్లు సస్పెండైనా అతడి తీరులో ఎలాంటి మార్పూ లేదని, అతణ్ణి శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎక్సైజ్ సీఐల బదిలీ

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 27: ఎక్సైజ్ సీఐలను బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఎం వెంకటరెడ్డిని గుంటూరు డీసీ స్క్వాడ్ నుంచి ఒంగోలు ఏసీ విజిలెన్స్‌కు, వై అశోక్‌కుమార్‌ను విజయవాడ డిస్టలరీ నుంచి గుంటూరు డీసీ స్క్వాడ్‌కు, రేఖా రెడ్డిని గుంటూరు డిపో నుంచి విజయవాడ డిస్టలరీ వింగ్‌కు, కోటేశ్వరరావును గుంటూరు డిపో నుంచి మార్కాపురం డిపోకు, ఎస్ రామారావును నెల్లూరు డిపో నుంచి గుంటూరు డిపోకు, బీ కిషోర్‌ను ఓజిలి డిపో నుంచి గుంటూరు డిపోకు బదిలీ చేశారు. అదేవిధంగా శ్రీనివాసమూర్తిని తెనాలి డిపో నుంచి డిస్టలరీ వింగ్‌కు, కరీం బేగంను ఒంగోలు డిపో నుంచి తెనాలి డిపోకు, ఎండీ బాషాను నరసరావుపేట డిపో నుంచి ఓజిలి డిపోకు, ఎం ప్రమీలను నరసరావుపేట డిపో నుంచి డిస్టలరీ వింగ్‌కు, బుజ్జిబాబును మార్కాపురం నుంచి నరసరావుపేట డిపోకు, శ్రీరామ్‌ప్రసాద్‌ను డిస్టలరీ వింగ్ నుంచి నరసరావుపేట డిపోకు బదిలీ చేశారు. వీరితోపాటు మరో 12 మంది ఎక్సైజ్ ఎస్ఐలను కూడా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఏపీసీసీ వార్ రూమ్ కమిటీ కో ఆర్డినేటర్‌గా సోమశేఖర్

గుంటూరు, జనవరి 27: నూతనంగా ఏర్పడిన ఏపీసీసీ వార్ రూమ్ కమిటీ కో ఆర్డినేటర్‌గా వడ్డి సోమశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. రేపల్లె తాలూకా వడ్డీవారిపాలెంనకు చెందిన సోమశేఖర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ప్రొఫెషనల్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. సోమశేఖర్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

# రాజధాని రైతులను రోడ్డున నిలబెట్టారు

● 1502వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్లూరు జనవరి 27: ఎంత తొక్కాలని చూస్తే.. రాజధాని అమరావతి అంత పైకి ఎదుగుతుందని 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1502వ రోజుకు చేరున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడారు. అమరావతిలో భూములు కొట్టేయటానికి వీలు లేదనే విశాఖ రాజధాని అని నాటకాలు ఆడుతున్నారన్నారు. అక్కడ కారుచౌకగా కొన్న వేల ఎకరాల భూముల ధరలు పెంచుకోవటానికి అమరావతిని చంపేయాలనుకున్నారని అన్నారు. రాజధానికి భూములిచ్చిన రైతులను అక్కున చేర్చుకోవాల్సి ఉండగా నడిరోడ్డు మీద నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రతిఫలంగా వైసీపీ ప్రభుత్వం అడ్రస్ లేకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా మించి పోయింది లేదు.. అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాలలో ఆందోళనలు కొనసాగాయి.



వెంకటపాలెం ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

## నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

## బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 116, 124, 135 |
| చికెన్ విత్ స్కిన్ | 218.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 228.00 |

# రాష్ట్రానికి పట్టిన చీడ జగన్

● మాజీ మంత్రి దేవినేని ఉమ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమ, పక్కన బి.రామాంజనేయులు

ప్రత్తిపాడు, జనవరి 27: రాష్ట్రానికి పట్టిన చీడ జగన్‌మోహన్ రెడ్డి.. ఆయన్ను బంగాళాఖాతంలో.. 161 అడుగుల గోతిలో పూడ్చి పెట్టాలని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. ఈ నెల 29న చంద్రబాబు నాయుడు పర్యటనను పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. మండలాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను పొడిగింపు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నారుమళ్లకు పులిచింతల నీళ్లు ఎందుకు వదలలేదు అని ఓట్లు అడగటానికి వచ్చిన వైసీపీ నాయకులను నిలదీయాలన్నారు. పంట నష్టపరిహారం డబ్బులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే దమ్ము, ధైర్యం నీకు ఉందా అంటూ జగన్ రెడ్డి అంటూ సూటిగా ప్రశ్నించారు. వెలుగొడ టన్నల్‌లో నీళ్లు ఇవ్వకుండానే, ధర్మల్ పనులు పూర్తి చేయకుండానే సిగ్గు లేకుండా ఫిబ్రవరిలో జాతికి అంకితం అంటూ ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని రానున్న ఎన్నికల్లో నిన్ను పత్తా లేకుండా పంపడం ఖాయమన్నారు. చంద్రబాబు సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బి.రామాంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు వందనాదేవి, మండల పరిశీలకులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, తెలుగురైతు రాష్ట్ర మీడియా కోర్డినేటర్ గింజుపల్లి వెంకటేవ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శివరామప్రసాద్, బీసీ నాయకులు భగత్, కల్లూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, అయినంపూడి నాగేశ్వరరావు, ఇనగంటి సుధాకర్, వెలివెల్లి సుబ్బారావు, నాగరాజు, అంకాళం కోటేశ్వరరావు, పాలేటి సాంబశివరావు, రామ్మోహనరావు, మాకినేని జగన్, జాగర్లమూడి మల్లేశ్వరరావు, మల్లంపాటి శేషగిరిరావు, దూపాటి కోటేశ్వరరావు, శివయ్య, కనపర్తి అనిల్, బసవబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదనందిపాడు, వట్టిచెరుకూరు మండల గ్రామాల్లో దేవినేని ఉమా పర్యటించి కార్యకర్తలతో మాట్లాడారు.

# క్రైస్తవ జీవితం ఆదర్శనీయం

● జె.శామ్యూల్ కిరణ్ ● రెండో రోజు బైబిల్ మహోత్సవాలకు పోటెత్తిన భక్తులు



ప్రసంగిస్తున్న శామ్యూల్ కిరణ్

పెదకాకాని, జనవరి 27: క్రైస్తవ జీవితం ఆధునిక మానవాళికి ఆదర్శనీయమని బైబిల్ మిషన్ అధ్యక్షులు జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట జరుగుతున్న బైబిల్ మిషన్ 86వ మహోత్సవాలకు రెండో రోజు శనివారం భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్నాటక, మహా రాష్ట్ర, ఒడిస్సా, ఢిల్లీ నుంచి పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ మహోత్సవాల్లో ఆయన మాట్లాడుతూ ఏక మనసుతో దేవుని ప్రార్థించ డం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. బైబిల్‌లో ప్రాముఖ్యతను సంతరించుకున్న 24 గురు పెద్దల గురించి ఆయన వివరించారు. క్రైస్తవులు మాదిరికరమైన జీవితాన్ని అవలంబించాలన్నారు. దేవుని కోసం సాక్షులుగా నిలవాలని కోరారు. అనంతరం పాస్టర్లు కె.అలెగ్జాండర్, పి.దేవకుమార్, కె.ప్రశాంత్‌కుమార్, ఇమ్మానియేల్ దేవదాస్, వై.శామ్యూల్ ప్రకాష్, యేసేపు, జీవన్ దేవదాసు, ఎలీషా దాస్, దేవదాసు లూథరన్ బాబు తదితరులు దైవ సందేశాన్నందించారు. పెదకాకాని స్వస్థిశాలకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో ఈ క్రమంలో మహోత్సవాల ప్రాంగణం నుంచి ప్రత్యేక ఉచిత బస్సుల ప్రయాణ సదుపాయాన్ని నిర్వాహకులు చేపట్టారు.

# పల్నాడు వార్తలు







సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

## ప్రజల తిరుగుబాటును ముందే ఊహిస్తున్న జగన్

● మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, జనవరి 27 : రాష్ట్రంలో అస్తవ్యస్తమైన దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తప్పుకుంటానంటూ కథలు చెపుతున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం పార్టీ నేతలతో ఆయన మాట్లాడుతూ 2021లో నా వెంట్రుక కూడా పీకలేరన్నారని, 2022లో నన్నే నమ్మండి, 2023లో మిమ్మల్నే నమ్ముకున్నా, 2024లో హ్యాపీగా దిగి పోతానంటూ ప్రజలను మభ్య పెడుతున్నా రన్నారు. ఐదు సంవత్సరాలుగా ప్రజలను, ప్రజా వనరులను సుమారు రూ.4 లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. ఇప్పటి వరకు రూ.10 లక్షల కోట్ల వరకు అప్పులు చేశారని, ఇప్పటికే రాష్ట్రాన్ని దిగజార్చావన్నారు. ప్రజాధనం రూ.4 కోట్లు ఇండియాటుడేకు ధారబోసి పెయిడ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకున్నావని, విద్యా వ్యవస్థ గురించి మాట్లాడటం మానివేసి దిక్కుమాలిన రాజకీయ ప్రసంగాలు ఇచ్చావన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, రామారావు, వాసిరెడ్డి రవి, రాజ, నాగరాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో లోపాలు సవరించాలి : ఆర్డీవో



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి

పిడుగురాళ్ల, జనవరి 27 : గురజాల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో గుర్తించిన లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయడంతో పాటు చనిపోయిన వారి ఓట్లను తొలగించడమే కాకుండా ఫారం-7 ద్వారా తొలగింపునకు వచ్చిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాకే ఓటు ఉంచాలో తీసివేయాలో చేయాలని గురజాల ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి తెలిపారు. పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయం లో శనివారం పలువురు బీఎల్‌వోలు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా ఓట్ల చేర్పులు, మార్పుల పై వచ్చిన దరఖాస్తులను ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో విచారించాల్సిందేన ని ఆర్డీవో ఆదేశించారు. కార్యాలయాల్లో కూర్చొని జాబితాలు తయారు చేస్తే ఫిర్యాదులు వస్తే ఇంటికి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ప్రతి విషయం ఎన్నికల కమిషన్ పరిశీలిస్తుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ కె.చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, పలువురు ఎన్నికల అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ప్రతి మనిషికి ఆధ్యాత్మికత అవసరం

● త్రిదండి చినజీయర్‌స్వామి

పిడుగురాళ్ల, జనవరి 27 : ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరు కొంత సమయాన్ని ఆధ్యాత్మికత కోసం కేటాయించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్‌స్వామి తెలిపారు. దేవాలయాలు భక్తులకు మార్గదర్శిగా, మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా వుంటే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ దేశానికే మంచిదని, రాములవారి ప్రియభక్తుడే ఆంజనేయుడు అన్నారు. దేశమంతా రామ.. శ్రీరామ... నామజపం పలకాలన్నారు. శనివారం సాయంత్రం పిడుగురాళ్లలో పంచముఖ ఆంజనేయస్వామి వారికి పుష్పాభిషేకంలో పాల్గొన్నారు. మొదట స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద చినజీయర్‌స్వామికి వేలాది మంది భక్తులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని వ్యాపార ప్రముఖులు కనిగిరి శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదుట కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. త్రిదండి చినజీయర్‌స్వామి ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం పూల బుట్టలతో వేలాది మంది మహిళలు కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నుండి ఆంజనేయస్వామి ఆలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అధ్యక్షులు కాకుమాను మల్లిఖార్జునరావు, ఆముదాల గంగాధరరావు, భవిరిశెట్టి శ్రీను, కాకుమాను గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపుగా వస్తున్న త్రిదండి చినజీయర్‌స్వామి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు

## ఇంటింటికి ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు

పిడుగురాళ్ల, జనవరి 27: పాతగణేశునిపాడు గ్రామంలో తాగునీరు అందించేందుకు ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామ రెండవ సర్పంచ్‌గా అంగదాల సాంబశివరావు, ఎమ్మెల్యే కాసు మహిళలకు ఆసరా చెక్కులను అందజేశారు. గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాసు మహేష్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## మద్యం కేసులో పట్టుబడిన వాహనాలకు రేపు వేలం

దాచేపల్లి, జనవరి 27 : దాచేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం కేసులో పట్టుబడిన కార్లు, మోటార్ సైకిళ్లు, లారీలు వేలం వేస్తున్నట్లు దాచేపల్లి సీఐ సురేంద్రబాబు శనివారం తెలిపారు. ఆసక్తిగల వారు 29వ తేదీ ఉదయం 10 గంటలకు దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాల్సిందిగా కోరారు.

## రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చేది షర్మిలమ్మే

దాచేపల్లి, జనవరి 27 : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చేది పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మేనని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు కరాలపాటి జాని అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ షర్మిలమ్మను కలిసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాన్ని అందజేశామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డికి భవిష్యత్ కనిపిస్తుందని, ఓటమికి సిద్ధంగా వున్నాడని వివరించారు. రాష్ట్రంలో మద్యనిషేదం లేదు.. రహదారులు లేవు, పోలవరం లేదు, మెట్రో రైళ్ల లేవు.. బీజేపీకి వైసీపీ తొత్తుగా మారిందని విమర్శించారు.

## బాలికలపై దాడులు జరిగితే ఫోక్సో చట్టం వర్తిస్తుంది

● జూనియర్ సివిల్ జడ్జి మురళీగంగాధరరావు




మాట్లాడుతున్న జడ్జి మురళీగంగాధరరావు

మాచవరం, జనవరి 27: సమాజంలో ఎక్కడైనా ఎప్పుడైనా మైనర్ బాలికలపై దాడులు జరిగితే, అలాంటి వారికి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి మురళీగంగాధరరావు తెలిపారు. శనివారం గంగిరెడ్డిపాలెం గ్రామంలోని విజేత జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థినులకు న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికలపై ఎవరైనా దాడులు చేస్తే ప్రతిదాడి చేయాలని, ప్రయాణించే సమయంలో బాలికలపై, మహిళలపై దాడులు చేస్తే గట్టిగా కేకలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఉన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

రెంటచింతల, జనవరి 27 : ప్రభుత్వం ఉచితంగా అందచేస్తున్న జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చౌడేశ్వరీ కోరారు. శనివారం పాలువాయిగేట్ గ్రామంలో 360 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ సాగర్ రాణి, డాక్టర్ వెంకయ్య, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

● 500 మందికిపైగా నియామకపత్రాలు అందజేసిన యరపతినేని



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, గురజాల టౌన్, జనవరి 27 : గత కొన్నేళ్లుగా యువతకు వారి అర్హతలను బట్టి ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేకపోవ డంతో శనివారం గురజాలలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాకు మంచి స్పందన లభించింది. గురజాల నియోజకవర్గంలోని నలుమూలల నుంచి యువతీ, యువకులు వేలాదిగా హాజరయ్యారు. ఉదయం 10 గంటలకే జాబ్‌మేళా ప్రాంగణమైన వాగ్దేవి ఫార్మసీ కళాశాల నిండిపోయింది. మొత్తం 53 ప్రముఖ కంపెనీలు జాబ్‌మేళాకు హాజరయ్యాయి. ఐటీ, నాన్ ఐటీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్ లేకపోవడంతో 10వ తరగతి నుండి బి.టెక్ వరకు అర్హత కలిగిన యువతీ యువకులు వేలాదిగా హాజరై ఒక్కొక్క రు రెండు, మూడు కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. గురజా ల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, తనయుడు సాయినిఖి ల్ పర్యవేక్షణలో ప్రతి యువతీ, యువకులను పలకరిస్తూ వారి బయోడేటాలను తెలుసుకోవడంతో పాటు ఏ బ్లాక్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారో దగ్గరుండి వివరించారు. జాబ్‌మేళాకు వచ్చిన వేలాది మందికి భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఇంటర్వ్యూలు ముగిశాక అర్హతలను బట్టి సుమారు 500 మందికిపైగా నియామ కపత్రాలను యరపతినేని శ్రీనివాసరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు ఇవ్వని వ్యక్తి సీఎం పీఠంపై వున్నారని.. ఇచ్చేవారేమో జైలులో గడపాల్సి వచ్చిందన్నారు. దేశం మొత్తం యువత చంద్రబాబు ఐటీని ఆదర్శంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సిమెంట్ పరిశ్రమలతో పాటు ఏడాదికి ఒకటి, రెండు సార్లు జాబ్‌మేళాలు నిర్వహించి 2029 నాటికి గురజాల నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా తాను పనిచేస్తానని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

### ఎంతో ఆనందం



మాచవరం మండలం చెన్నాయపాలెం నుంచి ఇంటర్వ్యూకు హాజరయ్యా. నేను ఇంటర్ వరకు చదివి వ్యవసాయ పనుల్లో కుటుంబసభ్యులకు తోడుగా ఉంటున్నా. నా అర్హతకు తగ్గ ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యా. ఇప్పుడు యరపతినేని నిర్వహించిన జాబ్‌మేళాలో డైకిన్ కంపెనీలో ఉద్యోగం పొందటం ఆనందంగా ఉంది. - వంశీనాయక్, చెన్నాయపాలెం.

### ఉపాధి దొరికింది



చదువుకొని ఖాళీగా ఉన్న తనకు ఏదైనా ఉద్యోగం వస్తుందేమోనని ఎదురుచూశా. రాలేదు. ఇప్పుడు ఈ మెగా జాబ్‌మేళాలో ఉద్యోగం దొరకటంతో ఉపాధి లభించినట్లైంది. నాతో పాటు మరికొందరికి చదువు, ఉపాధి విలువ ఏమిటో తెలియజేస్తా. జాబ్‌మేళా నిర్వహించిన యరపతినేనికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. - చల్లా వీర్లవెంకయ్య, జంగమహేశ్వరపురం

### ఉద్యోగం పొందటం సంతోషం



నేటి యువతతో పోల్చితే యువత తక్కువేమి కాదన్నట్లుగా ప్రతి ఉద్యోగానికి మేము అర్హత సాధించి ఉద్యోగాన్ని పొందటం సంతోషంగా ఉందని గురజాలకు చెందిన షేక్ రేష్మ అన్నారు. ప్రముఖ కంపెనీలో శనివారం జరిగిన మెగా జాబ్‌మేళాలో ఉద్యోగం పొందిన ఆమె ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో ఉండేందుకు ఈ ఉద్యోగం ఎంతో ఉపయోగపడుతుంది. - షేక్ రేష్మ, గురజాల

### ఎన్నో ప్రయత్నాలు చేశా



బీటెక్ చదివి ఉద్యోగం కొరకు ఇప్పటి వరకు ఎన్నో ప్రయత్నాలు చేశాను. గత కొన్నేళ్లుగా ఎక్కడా కూడా ఉద్యోగ అవకాశాలు దొరకడం లేదు. గురజాలలో యరపతినేని శ్రీనివాసరావు నిర్వహించిన జాబ్‌మేళాలో తన అర్హతకు తగ్గ ఉద్యోగం లభించడం సంతోషంగా వుంది. ఇటువంటి మెగా జాబ్‌మేళాలు యరపతినేని మరికొన్ని నిర్వహించి మరికొంతమంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆయనను ఎప్పటికీ గుర్తించుకుంటామన్నారు.

- కె శిరీష, పులిపాడు



బ్రహ్మానాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న బ్రహ్మారెడ్డి

## టీడీపీలో చేరిన బ్రహ్మానాయుడు

మాచర్ల, జనవరి 27 : మండలంలోని తాళ్లపల్లికి చెందిన కాపు జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు పసుపులేటి బ్రహ్మానాయుడు శనివారం టీడీపీలో చేరారు. మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు.

## ఉచిత మెగా నేత్ర శిబిరం

మాచర్ల రూరల్, జనవరి 27: వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పట్టణ ఎస్ఐ సౌందర్య రాజన్ ప్రారంభించారు. పందిరి కనకయ్య, పార్వతమ్మ జ్ఞాపకార్థం వారి తనయుడు పందిరి నరసింహారావు సహకారంతో ఈ శిబిరం జరిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యదర్శి పందిరి నరసింహారావు, తిరువీధి వెంకటనాగేశ్వరరావు, చందోలు నాగేశ్వరరావు, పోలిశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

## పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ హనుమకుమార్

రెంటచింతల, జనవరి 27 : అన్ని పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య ఖచ్చితంగా పెరగాల్సిందేనని లేకపోతే పేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందిపడతారని జిల్లా డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో, ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ హనుమకుమార్ ఆదేశించారు. రెంటచింతలలోని పీహెచ్‌సీని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. హనుమకుమార్ మాట్లాడుతూ గతంలో ఈ పీహెచ్‌సీలో ప్రసవాలు అధికసంఖ్యలో జరిగేవని కానీ కొవిడ్ అనంతరం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి నేటి వరకు 11 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తనిఖీల్లో డాక్టర్ల బృందం ఎ.నీలకంఠేశ్వరరావు, సురేఖ్, ఉన్నూర్ సాహెబ్, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్లు నాగేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## డీడీవో మహాలక్ష్మికి సన్మానం

రెంటచింతల, జనవరి 27 : ఉత్తమ ఉద్యోగి అవార్డును కలెక్టర్ ఎల్.శివశంకర్ నుంచి డీడీవో వై.మహాలక్ష్మి అందుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని పలువురు వక్తలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మహాలక్ష్మి గౌరవార్థం ఆఫీసు సిబ్బంది,సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, ఏపీవో జయచంద్ర, సీనియర్ అసిస్టెంట్ అంజిబాబు, జగదీశ్వరరెడ్డి, శివకుమారి పాల్గొన్నారు. కాగా డీడీవో, మండల స్పెషలాఫీసర్ వై.మహాలక్ష్మిని ప్రకాశం జిల్లాకు బదిలీ చేస్తున్నట్లు శనివారం ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

## లైసెన్సు కలిగిన వ్యాపారులే బెల్లం విక్రయించాలి

మాచర్ల, జనవరి 27 : లైసెన్సు కలిగిన వ్యాపారులు మాత్రమే బెల్లం విక్రయించాలని సెబ్ సీఐ కిషోర్ అన్నారు. శనివారం పట్టణంలోని సెబ్ కార్యాలయంలో బెల్లం రిటైల్, ఔట్లెట్ వ్యాపారులతో ఆయన సమావేశమై పలు సూచనలు చేశారు. 5 కేజీలకు మించి విక్రయిస్తే వినియోగదారుని నుంచి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్లను నమోదు చేసుకోవాలన్నారు. సారా తయారీదారులకు బెల్లం విక్రయించడం నేరమన్నారు. అనుమానిత కొనుగోలుదారులు తారసపడితే సెల్: 8520087777కు సమాచారం అందించాలని సీఐ కిషోర్ సూచించారు. ఆయన వెంట ఎస్ఐ ప్రభాకర్ ఉన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

మాచర్ల, జనవరి 27: నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నేతలు శనివారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుర్గి మండలం కోలగుట్లకు చెందిన 10 కుటుంబాలు, కారంపూడి మండలం నరమాలపాడుకు చెందిన పత్తిపాటి బాలు, అతని అనుచరులు ఉన్నారు.

## చురుగ్గా జల్ జీవన్ మిషన్ పనులు : ఎంపీపీ

సత్తెనపల్లి రూరల్, జనవరి 27 : ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందించటమే లక్ష్యంగా మండలంలోని గ్రామాల్లో జల జీవన్ మిషన్ కార్య క్రమం కింద పనులు చురుగ్గా జరుగుతున్నట్లు ఎంపీ పీ జైభూన్‌బీ అన్నారు. మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో జరిగింది. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టు కొని నీటి ఎద్దడి లేకుండా చెరువులకు మంచినీరు నింపటం, కొత్త బోరింగ్‌లు వేయించటం వంటి పనులు చేపడుతున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఈవోపీఆర్‌డీ దయా సాగర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వందల కోట్ల ఖరీదు చేసే ఇసుక అక్రమ రవాణా

● టీడీపీ సీనియర్ నాయకుడు కంచేటి సాయి ఆరోపణ

క్రోసూరు, జనవరి 27 : పెదకూరపాడు నియోజకవర్గంలో కృష్ణా నది నుంచి పర్యావరణ, మైనింగ్, ఎటువంటి ఇతర అనుమతులు లేకుండా వందల కోట్ల రూపాయల విలువ చేసే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు కంచేటి సాయిబాబు ఆరోపించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి శనివారం ఆయన క్రోసూరులో విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ కంపెనీకి చెందిన 70 నుంచి 80 టిప్పర్లతో ఒక్కొక్క దానిలో 50 టన్నుల ఇసుకను ప్రతి నిత్యం అక్రమ రవాణా చేస్తున్నారని ఆయన అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు నిరసనగా తాము ఎన్‌జీటీలో కేసు వేశామని, కోర్టు తీర్పు అనుసరించి పర్యావరణ అనుమతులు రద్దయ్యాయని, మైనింగ్ అనుమతులు కూడా లేవని, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు చోద్యం చూడటం శోచనీయం అన్నారు. అమరావతి-బెల్లంకొండ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.70 కోట్లుగా ఉన్న టెండర్ ఒక్కసారిగా రూ.146 కోట్లకు చేరుకుందని, దీనిలో భారీగా అవినీతి జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇక్కడ జరుగుతున్న అవినీతి, కుంభకోణాలపై పూర్తి విచారణ జరిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి కార్యాచరణ రూపొందించుకొని ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు నలజాల సదాశివరావు, తోకా వెంకటరావు, గుడిపాడు బాషా, గాదె సూర్యనారాయణ, ఏపూరి నాగేశ్వరరావు, వల్లాల వెంకటేశ్వరరావు, ఎ.వెంకటరామిరెడ్డి, కుంభా ఏడుకొండలు, ఎం.రామాంజనేయులు, ఊరే రోశయ్య, దాచేపల్లి సైదా, అమరయ్య, పోతుగంటి లక్ష్మయ్య, దుద్దుల యోహాన్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి : రమాదేవి

బెల్లంకొండ, జనవరి 27 : జనసేన పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు తోట రమాదేవి అన్నారు. బెల్లంకొండ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బెల్లంకొండలో జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల జనసేన అధ్యక్షురాలు రమాదేవి తెలిపారు. ధర్నాకు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు.

## ఆస్తి ఇవ్వలేదన్న కోపంతో తండ్రిపై కొడుకు దాడి

దాచేపల్లి, జనవరి 27 : ఆస్తి ఇచ్చే దానిలో తండ్రి తనకు సహకరించడం లేదన్న కోపంతో కన్న కొడుకు తండ్రిపై కర్రతో దాడి చేసి గాయపరిచిన సంఘటన శనివారం దాచేపల్లి మండలం అలుగుమల్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అలుగుమల్లపాడు మాజీ మునుసుబుగా పని చేసి ప్రస్తుతం 90 ఏళ్ల వయసులో జీవనం సాగిస్తున్న నెల్లూరి నారాయణపై అతని కొడుకు శ్రీనివాసరావు పొలం పంపకం విషయంలో తండ్రి తను చెప్పినట్లుగా వినడం లేదంటూ కర్రతో దాడి చేశాడు. ఈ ఘటనలో నారాయణకు దవడ వద్ద తీవ్రగాయమైంది. క్షతగాత్రుడు దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేసి అనంతరం 108 వాహనంలో గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## టాటా ఏస్ బోల్తా

● ఇద్దరికి తీవ్ర, పది మందికి స్వల్ప గాయాలు

అచ్చంపేట, జనవరి 27 : మండలంలోని తాడువాయి పంచాయతీ పరిధిలో గల సండ్ర తండా వద్ద 30 మంది కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ బోల్తా పడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో పది మందికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం జరిగింది. చెరుకుంపాలెం గ్రామానికి చెందిన 30 మంది మిరపకాయ కూలీలు చల్లగరిగ వెళ్ళే క్రమంలో టాటా ఏసీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చెరుకుంపాలెం గ్రామానికి చెందిన ముద్రగడ శివలీలకు తీవ్రగాయం కాగా సారెడ్డి రవణమ్మ చెయ్యి విరిగిపోయింది. మరో పది కూలీలకు స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాలైన ఇరువురిని పోలీసులు సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చెరుకుంపాలెం టీడీపీ నాయకుడు, గ్రామ ఉప సర్పంచ్ పోట్ల శ్రీనివాసరావు సత్తెనపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు.

## పతనం దిశగా వైసీపీ : టీడీపీ నేతలు

సత్తెనపల్లి, జనవరి 27 : సత్తెనపల్లి నియోజకవర్గంలో వైసీపీ పతనం దిశగా పయనిస్తుందని టీడీపీ నేతలు బత్తుల ఆదినారాయణ, బత్తుల వెంకటస్వామి, బొక్కా సంగీతరావు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో వైసీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో మంత్రి అంబటి రాంబాబుకు, వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు.



అచ్చెన్నాయుడు సమక్షంలో కన్నా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

## వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరిక

సత్తెనపల్లి, జనవరి 27 : సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు, వారి అనుచరులు మూడు వందల మంది శనివారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే.అచ్చెన్నాయుడు సమక్షంలో సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి అచ్చెన్నాయుడు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో సింగరాజు సాయికృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ మాబూ, వైసీపీ యువజన విభాగం జిల్లా సెక్రటరీ అంకాళ్ళ రాంబాబు, సత్తెనపల్లి 11వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, అచులవారిపాలేనికి చెందిన గలభ సత్యనారాయణ, బలిజేపల్లి నుంచి కాళహస్తి ఆదాం, మాదల మాజీ ఎంపీటీసీ మిరియాల వెంకటేశ్వర్లు, చౌటపాపాయపాలెం పంచాయతీ బోర్డు మెంబరు మర్రి శ్రీలక్ష్మి, అనుపాలెం వైసీపీ నేత రాయ చంద్రశేఖరరెడ్డి, కోటనెమలిపురి నుంచి చవలం ఆనందరావులు తమ అనుచరులతో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో సత్తెనపల్లికి చెందిన టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, పూజల వెంకట కోటయ్య, దరువూరి నాగేశ్వరరావు, పాడి పెద వెంకటేశ్వర్లు, నూర్‌బాషా జాన్‌బాబు, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, అంచుల నరసింహారావు, పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

## కన్నాను గెలిపిస్తాం : డాక్టర్ సాయికృష్ణ

నకరికల్లు, జనవరి 27 : సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కన్నా లక్ష్మీనారాయణను గెలిపిస్తామని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అన్నారు. డాక్టర్ సాయికృష్ణ తన అనుచరులతో నకరికల్లు మండలానికి చెందిన వివిధ గ్రామాల్లోని రెండు వందల కుటుంబాలతో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణతో కలసి అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం ఆయన నకరికల్లులో మీడియాతో మాట్లాడుతూ సత్తెనపల్లిలో కన్నాను గెలిపిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీని బలపరుస్తామన్నారు.

## కన్నాను కలసిన బెంగళూరు టీడీపీ ఫోరం

సత్తెనపల్లి, జనవరి 27 : పట్టణంలోని రఘురామ్ నగర్‌లో గల కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో శనివారం సాయంత్రం బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పది సంవ త్సరాలుగా ఫోరం తరుపున చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి రూపొందించిన పుస్తకాన్ని కన్నాకు అందించారు. కార్యక్రమంలో నల్లూరి విష్ణు, బొలినేని నరేష్, కొండవీటి లెనిన్, కొండవీటి హరీష్, బొగ్గవరపు శ్రీనివాసరావు, గోపీ, వరంగల్ సురేంద్ర, భార్గవ్, కవిరాజు రాధాకృష్ణ, కాకరపర్తి లోకేశ్ ఉన్నారు.

## రాక్షస పాలనను పార దోలండి : కన్నా

నకరికల్లు, జనవరి 27 : రాష్ట్రంలో అధికార వైసీపీ ఇస్తున్నట్టు చెపుతున్న సంక్షేమ పథకాల కంటే తాము అధికారంలోకి వస్తే అంత కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తామని, పోలవరాన్ని పూర్తి చేస్తామని, రాజధానిని నిర్మిస్తామని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రాత్రి నకరికల్లు మండలం దేచవరంలో బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరిలతో పాటు జీవీ కోటేశ్వరరావు, లక్ష్మణ్‌లు స్థానిక టీడీపీ నేతలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం రూ.12 లక్షల కోట్లు అప్పు తెచ్చి రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమం కింద పంపిణీ చేసినట్టు వైసీపీ ప్రభుత్వం చెపుతుందన్నారు. రూ 9.50 లక్షల కోట్లు ఏమ య్యాయని కన్నా ప్రశ్నించారు. తొలుత వినాయక దేవాలయంలో కన్నా పూజలు చేశారు. కన్నాకు బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాదెండ్ల సత్యనారాయణ, బోడపాటి రామారావు, గంగవరపు కిష్టయ్య, కందుల లక్ష్మారెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, కంకణంపాటి వీరయ్య, పెమ్మసాని శ్రీనివాసరావు, ముప్పాళ్ళ కామేశ్వరరావు, పెమ్మసాని వెంకటరావు, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, రావిళ్ళ గోపీకృష్ణ, ఇర్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

●సత్తెనపల్లి, జనవరి 27 : పట్టణంలోని 8వ వార్డులో శనివారం సాయంత్రం ఆ వార్డు టీడీపీ అధ్యక్షుడు చిలకా శ్యామ్, నేతలు గుజ్జర్లపూడి స్టాలిన్, చింతపల్లి అజయ్ కుమార్‌లు ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ గురించి ప్రచారం నిర్వహించారు. వార్డులో 110 మందిని పథకంలో ఎన్‌రోల్ చేశారు. కన్నాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఎన్నికల ప్రచారానికి వేదికగా వైఎస్ఆర్ ఆసరా



మహిళలు బయటకు వెళ్లకుండా గేటుమూసి వేసిన చిత్రం

అమరావతి, జనవరి 27: వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమం పేరుతో శనివారం స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మం ఎన్నికల ప్రచారానికి వేదికగా మారింది. కార్యక్రమానికి పలు గ్రామా ల నుంచి డ్వాక్రా మహిళలను తరలించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాల్గొన్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, వసంతకుమారి దంపతులు వైఎస్ఆర్ ఆసరా ద్వారా మండలానికి మంజూరైన రూ11.19కోట్ల చెక్కును మహిళాసంఘాల ప్రతినిధులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు చేసింది ఏమిలేదని వైసీపీ ప్రభుత్వంలోనే ప్రతిగ్రామంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ప్రసంగించారు. ఎమ్మెల్యే ప్రసంగించే సమయంలో మహిళలు తిరుగుప్రయాణం పట్టగానే హైస్కూల్ గేట్‌లు మూసివేసి వారిని బయటకు వెళ్లకుండా నిలుపుదల చేశారు.

# పల్నాడు వార్తలు

నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



## వేల్పూరులో సొంతంగా ఒక్క అభివృద్ధి పనైనా చేశారా?

● టీడీపీ నాయకుడు లింగా శ్రీనివాసరావు

శావల్యాపురం, జనవరి 27: వేల్పూరులో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని గొప్పలు చెపుతున్న ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే చెపితే తప్ప వాళ్ళ సొంత నిర్ణయంతో ఒక్క అభివృద్ధి పనైనా చేశారా అని టీడీపీ నాయకులు లింగా శ్రీనివాసరావు ప్రశ్నించారు. శావల్యాపురంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారాలు లేకుండా చేసి డమ్మీలుగా మార్చారని, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీటీసీనైన గ్రామంలో జరిగిన కార్యక్రమాలకు ఆహ్వానించిన దాఖలాలే లేవని, అంతా ఎమ్మెల్యేనే చేసేప్పుడు ఇక ప్రజాప్రతినిధులెందుకని ప్రశ్నించారు. ఎంపీటీసీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కారం కాని కొన్ని పనులను స్వంత డబ్బు రూ.10లక్షలు ఖర్చు చేసి పూర్తి చేశానన్నారు. విలువలు లేనప్పుడు పార్టీలో ఉండడం దేనికని టీడీపీలోకి చేరానని, కానీ కొందరు పార్టీకి అన్యాయం చేసినట్లుగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎంతో న్యాయం చేశామని గొప్పలు చెప్పుకొంటున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు వేల్పూరులో 50 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పింఛను రాకుండా ఎందుకు అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సామాజిక సేవా పురస్కారం అందుకున్న గుమ్మడి



గుమ్మడిని అభినందనిస్తున్న ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావునాయక్

వినుకొండటౌన్, జనవరి 27: పట్టణానికి చెందిన గుమ్మడి వెంకటేశ్వర్లు ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ గుమ్మడి వృద్ధాశ్రమం ద్వారా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టర్ నుంచి సామాజిక సేవ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావునాయక్, సిబ్బంది గుమ్మడిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుగురికి ప్రాణం పోసిన శ్రీదత్త ఆస్పత్రి వైద్యులు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్

నరసరావుపేట లీగల్, జనవరి 27 : ప్రాణాపాయ స్థితిలో వచ్చిన ఎనిమిది మంది రోగులకు అరుదైన వైద్యం చేసి వారిలో ఏడుగురి ప్రాణాలను కాపాడినట్టు పట్టణంలోని శ్రీదత్తా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మంది రోగులు గత నెలకాలంలో తమ వైద్యశాలకు కార్డియాక్ అరెస్టైన స్థితిలో వచ్చారని, తమ సిబ్బంది ఎంతో నైపుణ్యంతో వారిలో ఏడుగురిని కాపాడామన్నారు. కోవిడ్ తరువాత ప్రస్తుతం యువకుల్లో కూడా గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయన్నారు. చాలా మంది గుండె నొప్పిని కూడా గ్యాస్ నొప్పి అని నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ఎవరికైనా గుండెకు సంబంధించిన సమస్యలు వస్తే వెంటనే దగ్గరలోని గుండె వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ జ్ఞానేశ్వరి, డాక్టర్ వేణుగోపాలరావు, డాక్టర్ మణికంఠ సురేష్, డాక్టర్ మహేశ్వరరావు, డాక్టర్ ముస్తాక్ రసూల్, టెక్నీషియన్‌లు, రోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

వినుకొండ, జనవరి 27 : జైభీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ కాలనీలో గల ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముట్లూరి ఎలీషాబాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్‌ఐ కత్తి స్వర్ణలత విచ్చేసి పదోతరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామగ్రిని అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు గంధం హరిప్రసాద్, నేలపట్ల అశోక్‌బాబు, నీలం శేఖర్‌బాబు, ఎండీజే కుమార్, ఆర్టీసీ ఉద్యోగి తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ

వంకాయలపాడు(యడ్లపాడు), జనవరి 27: మండలంలోని వంకాయలపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తోందన్నారు. అస్తవ్యస్త పాలనతో సామాన్యుల బతుకు ఛిద్రం అయ్యిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, రాబోయే ఎన్నికల్లో జగన్‌ను గద్దె దించి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సాయిబాబు, కార్యదర్శి కాకమాను చంటి, నాయకులు కందిమళ్ళ రఘురామారావు, మద్దూరి వీరారెడ్డి, మద్దినేని సుబ్బారావు, వంకాయలపాడు గ్రామ అధ్యక్షుడు షేక్ బుడే, నాగూర్, వెంకటస్వామి, షఫీ, ఆదం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసులు దాడి

● 200 లీటర్ల నాటుసారా స్వాధీనం

● వెయ్యిలీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ఈపూరు, జనవరి 27: మండలంలోని ఇనుమెళ్ళ సమీపంలో కుందేళ్ళబోడు వద్ద నాటుసారా తయారీ స్థావరాలపై శనివారం పోలీసులు దాడి చేశారు. దాడిలో వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 500 లీటర్ల నాటుసారాని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఎస్‌కే ఎండీ ఫిరోజ్ తెలిపారు. నకరికల్లు మండలం చేజర్లకు చెందిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మద్యం అక్రమ రవాణా, నాటు సారా తయారీ, బెల్టుషాపులు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎస్‌ఐ, పోలీసులు

## పేద విద్యార్థికి ఆర్థిక సాయం

నరసరావుపేట టౌన్, జనవరి 27: నరసరావుపేట ఎన్‌జీవో కాలనీలో ఉన్న బొల్లు రాజేశ్వరి కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ శనివారం పేద విద్యార్థికి ఆర్థికసాయం అందించింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం యనమదలకు చెందిన ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న దూపాటి వరుణ్‌సాయికుమార్‌కు రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ బొల్లు వెంకటకృష్ణారావు, బొల్లు వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు కోమటినేని నాసరయ్య, మర్లపాటి రామకృష్ణ, గోపాలకృష్ణబాబు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు బ్రహ్మకుమారి.. నూతన భవన ప్రారంభోత్సవం

నరసరావుపేట లీగల్, జనవరి 27: పట్టణంలోని అరండల్‌పేటలో గల ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయ నూతన భవనాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్టు స్థానిక శాఖ నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సొంత భవనంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఉదయం 8గంటలకు నూతన భవన ప్రవేశాన్ని రాజయోగిని సీలు డీబీజీ ప్రారంభిస్తారన్నారు. అనంతరం 10గంటలకు పెదచెరువులోని కాసు కల్చరల్ సెంటర్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొంటారన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజులు పని దినాలు కల్పించాలి

● కలెక్టర్ శివశంకర్ లోతేటి



ఉపాధిహామీ పనులపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

నరసరావుపేట రూరల్, జనవరి 27 : పల్నాడు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి 100 రోజులు పనిదినాలు కల్పించాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ అతిథిగృహంలో మహాత్మాగాంధి జాతీయ ఉపాధిహామీ పథకంపై కలెక్టర్ శివశంకర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి. జోసఫ్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లాలోని నరసరావుపేట క్లస్టర్, గురజాల క్లస్టర్, సత్తెనపల్లి క్లస్టర్, వినుకొండ క్లస్టర్, తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అమలుకు సంబంధించి వివిధ అంశాలపై కలెక్టర్ శంకర్ లోతేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన పని దినాల సాధనలో పూర్తి లక్ష్యాన్ని సాధించాలని గ్రామీణ ప్రాంతాల్లో పేద వేతనదారులకు, ఎస్టీ, ఎస్సీ కుటుంబాలకు పనిదినాలు కల్పించాలని సకాలంలో వేతనాలు చెల్లించాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రస్తుతం మంజూరైన అమృత్ సరోవర్, మిని అమృత్ సరోవర్, ఫారం ఫండ్‌ల పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రతి కుటుంబానికి సగటు పనిదినాలు కలిగించాలని, పని అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధిపని కల్పించాలని సూచించారు.

## రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



ప్రత్తిపాటి పుల్లారావును మర్యాద పూర్వకంగా కలసిన బెంగళూరు టీడీపీ ఫోరం ప్రతినిధులు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 27: రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా జగన్‌ను సాగనంపే బాధ్యత యువత చేతుల్లోనే ఉందని మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. 2019 వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఆంధ్రప్రదేశ్ ఎలా ఉండేది?, అలాంటి రాష్ట్రాన్ని జగన్ ఐదు సంవత్సరాల్లో ఎలా తయారు చేశారో అందరి కంటే యువతకే బాగా తెలుసన్నారు. సూర్యోదయ ఆంధ్రప్రదేశ్ చిమ్మ చీకట్లు నింపి ఉద్యోగం కావాలంటే పొరుగు రాష్ట్రాలకు వెళ్ళాల్సిన దుస్థితి కల్పించిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పటానికి అధికారం నుంచి ఆమడదూరం విసిరి వేయటానికి ఎన్నికల రూపంలో యువతకు సరైన అవకాశం వచ్చిందన్నారు. ముఖ్యంగా ఐటీ రంగం వృత్తి నిపుణుల్లో గూడు కట్టుకు పోయిన బాధను తీర్చుకోవటానికి ఇదే సరైన సమయం, సందర్భం అని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. శనివారం మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును పట్టణంలోని ఆయన నివాసంలో బెంగళూరు టీడీపీ ఫోరం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు. బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న నియోజకవర్గ ఓటర్లను ఎన్నికల సమయంలో ఓటు వినియోగించుకొనే విధంగా చైతన్య పరుచుకున్నట్టు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక పాలనను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లటంతో పాటు ఏపీ అభివృద్ధికి చంద్రబాబు అవసరం ఏమిటో ప్రజలకు వివరిస్తామన్నారు. మన నియోజకవర్గంలో ఐటీ ఉద్యోగులతో కలసి ప్రచారం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారిని అభినందించారు. ప్రత్తిపాటిని కలసిన వారిలో శంకర్ తోబాటి, విష్ణు నల్లూరి, బొల్లినేని రమేష్, కొండవీటి హరీష్, శ్రీనివాస్ బొగ్గవరపు, గడ్డం భార్గవ్, వంగవల్లు సురేంద్ర, కసిరాజు రాధాకృష్ణ, కాకరపర్తి లోకేశ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల అసంతృప్తి

● రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి రూ.10 కోట్లు వచ్చే అవకాశం : మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ



చైర్మన్ షేక్ రఫానీ

కౌన్సిల్ సమావేశంలో సమస్యలను ప్రస్తావిస్తున్న టీడీపీ గ్రూపు నాయకుడు గంగా శ్రీనివాసరావు, టీడీపీ కౌన్సిలర్ పాములపాటి శివ కుమారి

చిలకలూరిపేట, జనవరి 27: చిలకలూరిపేట మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెండు మూడు రోజుల్లో రూ.10 కోట్లు అందే అవకాశం ఉందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ శనివారం అన్నారు. సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ నిధులతో పార్టీలకు అతీతంగా పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేద్దామన్నారు. కాగా అంతకుముందు అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్లు పలువురు సమావేశంలో మాట్లాడుతూ వార్డుల్లో సక్రమంగా అభివృద్ధి పనులు జరగటం లేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్ల వార్డుల్లో అభివృద్ధి పనులు జరగట్లేదని ఆరోపించారు. టీడీపీకి చెందిన మహిళా కౌన్సిలర్లు కొత్తకుమారి, కూనల ప్రమీల, పాములపాటి శివకుమారి తదితరులు మాట్లాడుతూ తమ తమ వార్డుల్లో అభివృద్ధి పనుల విషయంపై అసహనం వ్యక్తం చేశారు. ఒక వైపు నిధుల కొరత ఉందంటూ మరొక వైపు అవసరం లేని ప్రాంతాల్లో కాల్వలు, కల్వర్టులు నిర్మిస్తున్నారని అన్నారు. పారిశుధ్య పరిస్థితి దిగజారి పోయిందన్నారు. టీడీపీ కౌన్సిలర్ల గ్రూపు నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎటువంటి అధికారం లేని ఒక వ్యక్తి సచివాలయ కో-ఆర్డినేటరుగా వ్యవహరిస్తున్నారని, అడ్మిన్ పేరుతో సచివాలయ ఉద్యోగుల సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అధికారుల సమావేశాల్లో కూడా ఆయన పాల్గొంటున్నాడని తెలిపారు. ఈ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఇందుకు కమిషనర్ గోవిందరావు సమాధానం ఇస్తూ ఈ విషయంపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని, ఇప్పటి వరకు ఇది తన దృష్టికి రాలేదని తెలిపారు. అధికార వైసీపీ కౌన్సిలర్ కోద్యానాయక్ మాట్లాడుతూ తన వార్డులో ఆరోగ్యకేంద్రం నిర్మాణం ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఉన్న ప్రాంతంలో నిర్మిస్తున్న ఈ ఆరోగ్యకేంద్రంపై తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు బిట్ర రాజేంద్ర, మాధవీరెడ్డి మాట్లాడుతూ తాము అధికార పార్టీలో ఉండి కూడా ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైసీపీ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ తమ వార్డుల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా శిలాఫలకాలు వేయటం లేదన్నారు. తక్షణం శిలాఫలకాలు వేయాలని ఈ సందర్భంగా చైర్మన్ రఫానీ అధికారులను ఆదేశించారు.

## 456 ఎకరాల ఎస్సీ, ఎస్టీల భూములను ఆక్రమించుకున్నారు

● తండాను సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్

● సమస్యలను పరిష్కరించాలని రేమిడిచర్ల తండావాసుల విజ్ఞప్తి



రేమిడిచర్ల గిరిజన తండాలో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ మెంబరు శంకర్‌నాయక్

బొల్లాపల్లి, జనవరి 27: మండలంలోని రేమిడిచర్ల తండాకు ఎస్టీ కమిషన్ మెంబరు శంకర్‌నాయక్ శనివారం తండాను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రామ్‌జీనాయక్ తమ గ్రామంలో 456 ఎకరాలు ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములను ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామసర్పంచ్ బ్రహ్మనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదరు భూములను తమకు ఇప్పించాలని కోరారు. భూక్యా వాగ్యానాయక్ మాట్లాడుతూ గ్రామంలో తాగు, సాగు నీరు లేక అల్లాడి పోతున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యారని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గిరిజన సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. రేమిడిచర్లలో నీటివసతి లేక ఎక్కువగా వలస వెళ్తున్నారని, వలస వెళ్లకుండా ఉపాధి పనులు ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని, తాగు నీటి సమస్య కొరకు జియాలజిస్టుల ద్వారా బోర్లు వేయించి నీరు అందించాలని అధికారులకు సూచించారు. తండా ప్రజల కోసం మౌళిక వసతులు కల్పించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా తండా నుంచి ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఎంపిక చేయాలన్నారు. గ్రామంలో అన్యాక్రాంతమైన పేదల భూములను వారి సమస్యలను పరిష్కరించే విధంగా రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేషిరెడ్డి, డీటీడబ్ల్యూవో వీ వరలక్ష్మి, విష్ణునాయక్, తహసీల్దార్ కౌసిత్ కుమార్, ఎంపీడీవో జిలానీ బాషా, ఎంఈవో పార్వతి, పంచాయతీరాజ్ ఏఈ అల్లాభక్షు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

వినుకొండ, జనవరి 27 : గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్ అన్నారు. పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేమిడిచర్ల గ్రామాన్ని అక్కడ ప్రజల కోరిక మేరకు సందర్శించామని, ఈ సందర్భంగా గ్రామంలో భూసమస్యలు, తాగునీటి, శ్మశానవాటిక సమస్యలు కమిషన్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినట్లు ఆయన అన్నారు. సమావేశంలో డీటీడబ్ల్యూవో వరలక్ష్మి, గిరిజన నాయకులు రవినాయక్, విష్ణునాయక్, రేమిడిచర్ల సర్పంచ్ వడితే బ్రహ్మనాయక్, హనుమంతునాయక్ తదితరులు న్నారు.

## చిలకలూరిపేట సబ్ ట్రెజరరీ అధికారిపై చర్యలు తీసుకోవాలి

● ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ సంపత్‌బాబు డిమాండ్



డీఆర్‌వో కే వినాయకంకు వినతిపత్రం అందజేస్తున్నా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌బాబు. తదితరులు

నర సరావుపేట టౌన్, జనవరి 27: చిలకలూరిపేట సబ్ ట్రెజరరీ అధికారిపై చర్యలు తీసుకోని, విచారణ జరిపించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ సంపత్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో డీఆర్‌వో కే వినాయకంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీ సంపత్‌బాబు మాట్లాడుతూ చిలకలూరిపేట సబ్‌ట్రెజరరీ అధికారి ఉపాధ్యాయుల వేతన, ఎరియర్, ఇంక్రిమెంట్ తదితర బిల్లుల మంజూరుకై ఉద్దేశ్యపూర్వకంగా అభ్యంతరం చెబుతున్నారని ఆరోపించారు. మాముళ్ళు ఇచ్చిన వారి బిల్లుల విషయంలో ఎటువంటి విధివిధానాలు పాటించక పోయినా మంజూరు చేయడం, ఇవ్వని ఉపాధ్యాయుల బిల్లులను ఏదోఒక నెపంతో నిలిపి వేసి తీవ్రంగా వేధిస్తున్నాడని అన్నారు. మండల ఉపాధ్యాయుల జీతాల బిల్లులు విషయంలోని లంచం ఇవ్వని మండలాల జీతాల బిల్లును సైతం ఎటువంటి కారణం లేకుండా 7 నుంచి 10 రోజుల వరకు అప్రూవ్ చేయడం లేదని చెప్పారు. ట్రెజర్ ఉద్యోగులు చేసిన పొరపాట్లుకు యడ్లపాడు ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుడి వద్ద రూ.70 వేలు బలవంతంగా లంచం తీసుకున్నారని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిన 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయుల జీతాలు విషయంలో కూడా ఒక్కొక్కరి నుంచి రూ.5 వేలు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. బదిలీకి గురైన ఉపాధ్యాయుడి ఎల్‌పీసీ విషయంలో నిబంధనలకు విరుద్ధంగా జీతం మంజూరు చేసి లంచం తీసున్నారని తెలిపారు. చివరికి మట్టిఖర్చుల విషయంలో కూడా లంచం ఇవ్వాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. లంచం లేనిదే చిలకలూరిపేట సబ్‌ట్రెజరరీ కార్యాలయంలో ఏ బిల్లు పాస్‌కాని పరిస్థితిని తీసుకువచ్చారన్నారు. ఈ కార్యాలయానికి సంబంధించిన అవినీతిని ఆధారాలతో నిరూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు పమ్మి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రామయోగి స్వామి తిరునాళ్ల

నూజెండ్ల, జనవరి 27: నూజెండ్లలో ఉన్న రామయోగి స్వామి తిరునాళ్ళ ఆదివారం ఘనంగా జరగనున్నది. నూజెండ్ల పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఇల వేల్పుగా కొలిచే రామయోగి స్వామి తిరునాళ్ళ సందర్భంగా గ్రామంలో నాలుగు భారీ విద్యుత్ ప్రభలను నిర్మించనున్నారు. శనివారం గ్రామంలోని రామయోగి స్వామి పాదులకు జలాభిషేకం నిర్వహించారు.

## నలుగురు జూదరుల అరెస్టు

నాదెండ్ల, జనవరి 27 : మండలంలోని సంతమాగులూరు గ్రామపరిధిలో పేకాట స్థావరంపై నాదెండ్ల పోలీసులు దాడి చేశారు. గ్రామ శివారులోని ముస్లిం ఖబస్తాన్ సమీపంలో నలుగురు పేకాట ఆడుతుండగా వారిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4,050 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ బలరామిరెడ్డి తెలిపారు.

## 29న సాధికారత బస్సుయాత్ర

చిలకలూరిపేట, జనవరి 27: చిలకలూరిపేటలో ఈనెల 29న మధ్యాహ్నం 2 గంటలకు వైసీపీ సాధికారిత బస్సుయాత్ర బయలు దేరుతుందని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మల్లెల రాజేష్‌నాయుడు శనివారం తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొంటారని తెలిపారు.



## త్రికోటేశ్వరస్వామి ఆదాయం రూ.29.56 లక్షలు



హుండిలలో కానుకలు లెక్కిస్తున్న అధికారులు, భక్తులు

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్), జనవరి 27: ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయంలోని హుండీలను శనివారం లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గొలమూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గడిచిన 45 రోజుల కాలవ్యవధిలో ఆలయంలో ప్రదాన కానుకల హుండీ ద్వారా రూ.27,78,476, అన్నదానం హుండీ ద్వారా రూ.1,78,060 మొత్తం కలసి రూ.29,56,536 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇసప్పాలెం మహంకాళి ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి టి.సుదాకరరెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ మర్రాజు వెంకటరామకృష్ణ కొండలరావు, దర్మకర్తల మండలి సభ్యులు మట్లా లింగారెడ్డి, వంపుగుడి జానకయ్య, గుంటూరు లక్ష్మి, చిలంకూరి యోగేశ్వరరావు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు డీఎస్పీ కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ కేవీ మహేష్

నరసరావుపేట లీగల్, జనవరి 27: నరసరావుపేట పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని 13 పోలీసుస్టేషన్‌లకు సంబంధించి సుమారు 250మంది రౌడీ షీటర్లకు శనివారం నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కేవీ మహేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా అసాంఘిక శక్తుల కదలికలపై, రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వారి ప్రవర్తన మార్చుకోని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## రెండు కుటుంబాలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ సాయం

యడ్లపాడు, జనవరి 27: మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట, యడ్లపాడు గ్రామాలకు చెందిన రెండు కుటుంబాలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. యడ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన కోడిరెక్క సురేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక టీడీపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీమంత్రి పుల్లారావు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ.10వేలు ఆర్థికసాయాన్ని ప్రకటించారు. అలాగే చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన ఏలూరి నరసింహారావు దంపతులకు రూ.20వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు ప్రకటించిన ఆర్థికసాయాన్ని ఇరు కుటుంబాలకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

## పరిసరాలు, స్నేహితులను బట్టి వారి ప్రవర్తన ఉంటుంది

● కళాశాల వార్షికోత్సవంలో కపిలవాయి రాజాశంకరరావు





వార్షికోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ భవనం ఆంజనేయరెడ్డి, కపిలవాయి రాజాశంకరరావు తదితరులు

నరసరావుపేట టౌన్, జనవరి 27: విద్యార్థి ఉండే పరిసరాలు, స్నేహితులను బట్టే వారి ప్రవర్తన, భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విశ్రాంత ప్రిన్సిపాల్ కపిలవాయి రాజాశంకరరావు అన్నారు. వాగ్దేవి డిగ్రీ కళాశాల 11వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కపిలవాయి రాజా శంకరరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ వంటి గొప్పవారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా యువత ఆలోచనా విధానంలో మార్పు వస్తుందన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ భవనం ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ వాగ్దేవి యాజమాన్యం విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలను ప్రొత్సహించడం, వివిధ మల్టీనేషనల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయం అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో సమయం వృధా చేయకుండా క్రమ శిక్షణతో మెలిగే విద్యార్థులు నిజజీవితంలో ఉన్నతస్థాయిలో నిలుస్తారని అన్నారు. విద్యలో యూనిర్శిటీ ప్రకటించిన సెమిష్టర్ ఫలితాలలో టౌన్, యూనివర్శిటీ టాప్ మార్కులు సాధించిన, అదేవిధంగా క్రీడల్లో నేషనల్, స్టేట్ లెవెల్‌కు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి, కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, సూదా సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి ఫార్మసీలో నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి తదితరులు

నరసరావుపేట టౌన్, జనవరి 27: ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో ఫార్మడీ నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎక్టోవిస్ ఫార్మా సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ పర్చూరి శ్రీనాధ్ మాట్లాడుతూ ప్రస్తుత ఫార్మా రంగంలో వస్తున్న నూతన వైజ్ఞానిక సాంకేతిక అభివృద్ధి, నూతన పద్ధతులను ఎప్పటికప్పుడు అవగతం చేసుకోవాలని అన్నారు. గౌరవ అతిథి, కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఫార్మా రంగంలో ముందంజలో ఉందని, అందరూ నైపుణ్యాన్ని పెంచుకోవటం ద్వారా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పీ బార్గవ్‌భూషణ్‌రావు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్య, విలువలు పెంచుకోవాలని కోరారు. వేడుకల్లో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ప్రసాద్‌రెడ్డి, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, కళాశాల డీన్ ఎం లక్ష్మి సురేఖ, అధ్యాపకులు జీ కిరణ్, అశోక్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేయర్ ఉత్తమ సేవాపురస్కారం

వినుకొండ, జనవరి 27: మండలంలోని చీకటీగలపాలెం గ్రామ సచివాలయం సర్వేయర్‌గా ఉత్తమ సేవలను అందిస్తున్న చింతా శ్రీనివాసరెడ్డికి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవాపురస్కారం ప్రకటించింది. పురస్కారాన్ని కలెక్టర్ శివశంకర్ నుంచి శుక్రవారం అందుకున్నారు. శ్రీనివాసరెడ్డిని సహ ఉద్యోగులు అభినందించారు.

## సంగం డెయిరీ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం

రొంపిచర్ల, జనవరి 27: మండలంలోని రొంపిచర్ల పడమటిపాలెంలో గల దాసరిపాలెం సంగం పాల ఉత్పత్తిదారుల సహకార కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పశువులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు ప్రసాదు, చైతన్య పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 50 పశు వులకు పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు రాకుండా, పాల దిగుబడి పెరగడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మన్నం లక్ష్మీనరసయ్య, కార్యదర్శి సాగి రామారావు, సూపర్ వైజర్ కృష్ణారెడ్డి, పాలకేంద్రం సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.